



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 10 ఆగస్టు 2025 పేజీలు 10

## స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క....





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కి శనివారం ఆయన అధికార నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన సీతక్కకు స్పీకర్ ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్కారు భవనాలన్నింటిపై సోలార్ ప్లాంట్లు

▸▸ ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో 'ఇందిరా సౌర గిరిజన వికాసం' : డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (ఆగస్టు 9):** గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి సచివాలయం వరకు రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ భవనంపైనా సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో 'ఇందిరా సౌర గిరిజన వికాసం' పథకం అమలుపై సమీక్ష చేపట్టారు.

సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ముషారఫ్ ఫారూకి, రెడ్కో సీఎండీ అనిలా, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

**వారం లోపు వివరాలు పంపాలి**

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాల కోసం ప్రత్యేక ప్రశ్నావళి పంపుతున్నట్లు తెలిపారు. అందులో అవసరమైన అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. కలెక్టరేట్ల పార్కింగ్, క్యాంటీన్ నమూనా ప్రణాళికలు, మంచి రూపకల్పనలు పంపాలని సూచించారు.

**పాఠశాలలు, కళాశాలలు కూడా..**

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటిపారుదల శాఖ, రహదారులు–భవనాల శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాల వివరాలను కూడా సమర్పించాలని ఆదేశించారు.

**ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఉచిత పంపుసెట్లు**

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఉచిత సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించగా, ఈ నెలలో ఆదిలాబాద్ జిల్లాలో కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

కలెక్టర్లు ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా వారం లోపు పూర్తి వివరాలు పంపాలని, సందేహాలుంటే విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి, దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీలు, రెడ్కో ఉపాధ్యక్షులు మరియు సీఎండీని సంప్రదించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

## ఎన్నో కంప్లైంట్స్... ఎన్నోసార్లు ప్రజల ఆవేదనలు

▸▸ కలెక్షన్లకు అలవాటైన కమిషనర్... డ్రైనేజీ పొంగిన కనబడదు

▸▸ బాలాపూర్ ప్రజల ఆవేదన ఆరు నెలలైనా పరిష్కారం కాలేదు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 09):15వ డివిజన్ పద్మావతి కాలనీలో డ్రైనేజీ పొంగి ఆరు నెలలు గడుస్తున్న ఎన్నో కంప్లైంట్స్.. ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోని బడంగ్ పేట్ కమిషనర్ అని బాలాపూర్ ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15వ డివిజన్ పద్మావతి కాలనీలో దాదాపు (64,65, 74,75,77,78) ప్లాట్ల గల రోడ్లో గత ఆరు నెలలు నుండి డ్రైనేజ్ పొంగిపొర్లుతున్న పట్టించుకుని నాథుడు కరు వయ్యారని, ప్రజలు వాహన దారులు బాటసారులు అను కుంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ గురించి కమిషనర్ కు ఎన్నో కంప్లైంట్స్ ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు మాజీ ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. బడంగ్ పేట్ కమిషనర్ కు కావాల్సింది ఖాద్దర్ బెట్టలతో వచ్చే వారి కలెక్షన్లకు అల వాటై నరైన్నారని పలువురు ఆవేదనతో వెల్లడిస్తున్నారు. ఈనా టికైనా ఈసమస్యపై స్పందించాల్సిందిగా 15వ డివిజన్లోని వివిధ ప్లాట్ నెంబర్స్ యజమానులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 9 ): పట్టణంలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసుపుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ , నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు . ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ వద్ద శ్రీశైలం ,హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు, పంపిణీ చేశారు. మిగతా 2లో

## ఎర్రకుంటకు పూర్వ వైభవం తేవడానికి మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి శ్రమ ఫలించింది.



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 09) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన ఎర్రకుంట కు పూర్వ వైభవం తేవడానికి మాజీ కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి శ్రమ ఫలించింది అని భాగ్యనగర్ కాలనీవాసులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి శ్రమ ఫలితంగా ఎర్రకుంట నేడు వర్షపు నీటితో నిండుకుండలా మారిందన్నారు. గతంలో ఎర్రకుంట చెరువుకు వర్షం నీరు రావడానికి ఎన్నో అడ్డంకులు ఉండేవని ఎండాకాలం రాగానే పిచ్చి మొక్కలు చెత్త చెదారాలతో ఆ ప్రాంతమంతా దుర్గంధపరితంగా అపరిశుభ్రంగా ఉండేదని గుర్తు చేశారు. షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రధాన ఎజెండాగా ఎర్రకుంట అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా ఎర్రకుంట లోకి నీరు వచ్చే తూములను శుభ్రం చేయించి కుంటలోకి నీరు వచ్చే విధంగా ఆమె తనయుడు టింకు రెడ్డి అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. కార్పొరేషన్ నిధులను వేచించి ఐదు అడుగుల లోతు పూడికతీత పనులను చేపట్టారని వెల్లడించారు. వీటితోపాటు ఎర్రకుంట సుందరీకరణ కు కోట్ల రూపాయలను మంజూరు చేయించి కుంట చుట్టూ ఫెన్సింగ్ ని వేయించడంతోపాటు వృద్ధులు పిల్లలు వాకింగ్ చేయడానికి ఫుట్ పాత్ ను ఏర్పాటు చేశారని అన్నారు. కట్టపై చెత్తాచెదారాలను వేయకుండా సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎర్రకుంటకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చి. మినీ ట్యాంక్ బండ్ లా చేసిన ఘనత మాజీ కార్పొరేటర్ కి దక్కుతుందని ఉద్ఘాటించారు.

## ఈనెల 11న మాల అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించాలి

### -మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 9)ః ఈనెల 11న మాల అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన చేవెళ్ల పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ.... పి.వి రావు గారి పిలుపుమేరకు 11 ఆగస్టు, 1997లో హైదరాబాద్ తరలివచ్చిన లక్షలాది మంది మాలలపై అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంకుశత్వంగా జరిపిన పాశవిక దాడిలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన పానంగి శేషయ్య, గోపతోటి నారాయణరెడ్డి, సత్యనారాయణలతో సహా ఉద్యమ క్రమంలో అసువులు బాసిన పి.వి.రావుతో పాటు అనేక మంది అమరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. మాల అమరవీరులు చింధించిన రక్తం సాక్షిగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు మాలలకు దూరం చేయాలనుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉదృత పోరాటం చేయాలని కోరారు.

# బైక్‌పై క్షేమంగా ఇంటికి చేరాలంటే హెల్మెట్ ధరించాలి

### హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన ప్రయాణికులను ఆపి రాఖీ కట్టిన మహిళ కానిస్టేబుల్స్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ లేకుండా బైక్ నడుపుతున్న ప్రయాణికులకు మహిళ కానిస్టేబుల్స్ రాఖీ కట్టి వినూత్న ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ ఆధ్వర్యంలో బాలాపూర్ పోలీసులు శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ. బైక్ పై క్షేమంగా ఇల్లు చేరాలంటే హెల్మెట్ ధరించాలని వాహనదారులను కోరారు. రాఖీ పండుగలకు తోబుట్టువులకు రాఖీ కట్టేందుకు బైక్ పై భార్యలతో వెళ్తున్న అనేక మందికి రాఖీ కట్టి హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం ఎంత ప్రమాదమో వారికి తెలిపారు. రాఖి పండుగ సందర్భంగా ఈ వినూత్న ప్రదర్శనకు శ్రీకారం చుట్టామని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ సిఐతో పాటు ఎస్ఐలు, కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల మహాసభలను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 09): భవన నిర్మాణ కార్మికుల రెండవ మహాసభను విజయవంతం చేయాలని మండల సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. శనివారం భానికాస మండల అధ్యక్షులు బండి సత్తయ్య, కార్యదర్శి పొల్కం శ్రీరాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోల్కొండ లక్ష్మయ్య, కె.యాదయ్య, బండి రాములు, నర్సింగ్, జానర్ధన్, మేళ్ల భాస్కర్, దశరథ,శ్రీనివాస్, సత్తయ్య, గిరి,శ్రీకాంత్, కృష్ణ, నర్సింహ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 9) ః పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇండ్లు కట్టుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఈపథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, కరికె శ్రీనివాస్, చింపుల మల్‌రెడ్డి, మహిపాల్, కరికె సత్యనారాయణ, విఠల్, పెద్దగోళ్ల శ్రీను, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, చంటి, శ్రీనివాస్,రమేష్, అండాలు, గ్రామస్తులు ఉన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09):కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని రాఘవేంద్ర హోటల్ ఎదుట శ్రీశైలం - హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఈనెల 8న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని 24యేండ్ల వ్యక్తి మతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు ఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లో టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసే కోడేరు గ్రామానికి చెందిన కొమ్మరి శివకృష్ణ (24) అనే వ్యక్తి తన చెల్లెలు పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకొని హైద్రాబాద్ నుండి బైక్‌పై వస్తుండగా కడ్తాల్ సమీపంలోని ఈనెల 8న రాత్రి 4 గంటల సమయంలో రాఘవేంద్ర హోటల్ ఎదుట గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని 108 అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సి.ఐ తెలిపారు. కాగా శివకృష్ణను పరీక్షించిన వైద్యులు తలకు బలమైన గాయం కావడంతో అతను మృతిచెందినట్లు ధృవీకరించడం జరిగిందని, మృతుడి తల్లి సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుఖొని దరాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.

## ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి గృహంలో రక్షా బంధన్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08) : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోదరీమణులు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహానికి చేరుకున్న సోదరి రామేశ్వరమ్మ, కుమార్తె సరళ సంప్రదాయ బద్దంగా ఎమ్మెల్యేకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తు సోదరీమణీ రామేశ్వరమ్మ ఆశీర్వదించారు. రక్షాబంధన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారులు దుర్గా ప్రసాద్ రెడ్డి, కృష్ణవంశీధర్ రెడ్డిలు తదితరులు పాల్గోన్నారు.

## రైతు బీమా చేసుకొని రైతులు ఈ నెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలి : ఏడిఏ శోభారాణి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 9) : ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాలకు చెందిన రైతులు ఈనెల 05 లోపు కొత్త పట్టా పాస్ పుస్తకం వచ్చి రైతులు,రైతుభీమా చేసుకోని రైతులు ఎవరైనా వుంటే, ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏడిఏ శోభారాణి కోరారు. రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డ్, పాస్ బుక్, నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ జత పరచాలని ఆమె సూచించారు. ఇదివరకు భీమా ఉన్న రైతులకు అవసరం లేదని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఏవైనా మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉందని ఆమె వివరించారు. ఆయా మండలాలలోని రైతులు ఈ నెల 11న రైతు వేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ, మండల వ్యవసాయ అధికారుల వద్దకు రైతులు స్వయంగా వచ్చి, రైతు బీమా దరఖాస్తులను అందజేయాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మంగ్లీ రాములు,మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ దావా ధనంజయ్య, మైసయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కామ్య రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరీం, కాలే మల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు పాతకోట రాజు, గౌస్, మల్లెపాకుల జగదీష్, గోరేటి మహేందర్, గద్ద శివ,హరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన జాలగూడ యువతి

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఆగస్టు 9):**
చేవెళ్ల మండలంలోని అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడకు చెందిన యువతి వ్యవసాయ శాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకుంది. అతెల్లి రవీందర్ రెడ్డి, అనిత దంపతుల కుమార్తె అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో చదువుకుంది. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పాలెం వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చేసింది. ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో మాస్టర్ చేసేందుకు అమెరికాలోని లూథి యానా యూనివర్సిటీలో చేరింది. అక్కడ అగ్రికల్చర్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఫ్లోరిడా యూనివర్సిటీలో పిహెచ్డిలో చేరిన యువతి దాదాపు నాలుగేళ్లు కష్టపడి డాక్టరేట్ సాధించింది. ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# నేడు పెద్దేముల్‌కు అడికే కార్తీక్ రాక

- పెద్దేముల్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ...

**25వ వారం హన్‌మాన్ చాలీసా పారాయన్ ప్రారంభం**

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 09)ః
పెద్దేముల్ మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 10 (అదివారం) నాడు జరుగు హన్‌మాన్ చాలీసా 25వ వారం పారాయన్ కార్యక్రమానికి ముఖ్య అథితిగా, వక్తగా ఎంసీఏ – లా ,మరియు జర్నలిజం ,హన్‌మాన్ కథ వాచక్ అడికే కార్తీక్ హజరు కానున్నరాని ఆలయ కమిటి సభ్యులు తెలియచేశారు. అదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆంజ నేయ స్వామి దేవాలయంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హిందు సోదరులు, గ్రామ పెద్దలు, యువకులు ,వివిధ గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు 24 వారాలు హన్‌మాన్ చాలీసా పారాయణం పూర్తి అయిందని అదివారం రోజు 25 వారం హన్‌మాన్ చాలీసా పారాయణం కొనసాగు తుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.



# అనారోగ్యంతో కోటపల్లి ఏఎంసీ డైరక్టర్ బంద్యప్ప మృతి

**– ఆర్థిక సహయం అందచేసిన నారాయణరెడ్డి, నరేందర్**

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 09)ః
పెద్దేముల్ మండల ఇందూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జె. బందెప్ప శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తట్టెపల్లి మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇందూరు నరేందర్‌తో పాటు పలువురు ప్రగాడ సానుభూతి తెలిపారు. బందెప్ప మరణం పార్టీ కి తీరని లోటు అన్నారు. బందెప్ప ఎల్లప్పుడు అందరితో వినమంగా, మర్యాదగా ఉంటు అప్యాయతతో పలకిరించే వాడన్నారు.అనంతరం



మృతుని కుటుంబ సభ్యులకు తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ నరేందర్ రూ.10వేలు, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహయం అందచేశారు.మృతుడు బందెప్ప కుటుంబ విషయాన్ని స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల ఆదుకుంటామని వైస్ చైర్మన్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు బరోస ఇచ్చారు.

## డాక్టర్ మెతుకు ఆనంద్‌కు కుటుంబ సమేతంగా వెళ్లి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పడిగల రమా అశోక్...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పండుగ సంసదర్భంగా బిఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ కుటుంబ సమేతంగా వెళ్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మరి యు డాక్టర్ సబితా లను కలిసి రాఖీ పండుగ జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడగళ్ల అశోక్ మాట్లాడుతూ.... రాఖీ పండగ అనేది భారతీయ సమాజంలో గొప్ప సాం ప్రదాయం, అన్నా చెల్లెలకి మరియు ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని కష్టసు ఖాలలో తోడుగా నిలవాలని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అనే భావనతో జరు పుకునే గొప్ప పండుగ అన్నారు.ఈ సందర్భంగా రాబోయే కాలంలో స్థానిక సంస్థలలో మరియు రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ, వికారాబాద్ ఎమ్మెల్యేగా ఆనంద్ అఖండ విజయం సాధించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలకు రాఖీ కట్టిన ఆత్మీయులు..



**రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన, మేడ్చల్ ఆడపడుచులు**

**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు,09):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా మేడ్చల్‌లో రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయంగా, ఉత్సాహంగా జరిగాయి. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలకు మేడ్చల్ మండల మహిళా నాయకురాలు, మండల కో–ఆప్షన్ సభ్యురాలు రుక్సానా బేగం, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సద్ది రమాదేవి, నూతనకల్ మాజీ వార్డ్ మెంబర్ చిన్నోళ్ల సుజాత భాస్కర్ రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల బంధం, పరస్పర ప్రేమ, రక్షణకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నాయ కులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ యూనిస్ పాషా, నూతనకల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రముఖుల రాక..

**డీసీపీ కోటి రెడ్డి, సీబీఐ డీఐజీ శివసుబ్రహ్మణ్యం ప్రత్యేక దర్శనం**




**కీసర,మేజర్ న్యూస్,( ఆగస్టు 9):**శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం భక్తుల సందడి అలరా రింది. మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశా రు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు, చైర్మన్ టి.నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డిలు కలిసి ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అలాగే సాయంత్రం సీబీఐ డీఐజీ శివసుబ్రహ్మణ్యం కూడా స్వా మివారి దర్శనానికి వచ్చారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదమంత్రోచ్ఛారణ ల మధ్య మంగళ ఆశీర్వచ నం అందించారు.

## అనుబందానికి ప్రతీక రాఖీ...

**మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నాగేష్ యాదవ్**



**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగష్టు09):**
అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని తూము కుంట మున్సిపాలిటీ మాజీ 7వార్డ్ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నాగేష్ యాదవ్ అన్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కు బోడుప్పల్ లోని ఆయన నివాసం లో రాఖీ కట్టి,స్వీట్ తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్లారెడ్డికి రాఖీ కట్టిన మాజీ జెడ్పీటిసి అనితలాలయ్య



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగష్టు 09):** రాఖీ పండుగ సందర్భంగా శనివా రం శామీర్ పేట మాజీ జెడ్పీటిసి అనిత లాలయ్య బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో వారిని కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలలో ప్రతి పండుగలో ఒక పరమార్థం దాగి ఉందని, సోదరా భావాన్ని పెంచే ఈ రాఖీ పండుగ పర్వదిన వేళ మహిళా సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానను అన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఎగురవేసిన అధ్యక్షుడు సంజీవరెడ్డి**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 09):** ఘట్‌కేసర్‌లో శనివారం యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కాగా యువజన కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రఫీయుద్దీన్, కార్తీక్, సాయి చరణ్, బాలకృష్ణ, దామోదర్ రెడ్డి, సల్మాన్ రాజు, నిఖిల్, వివేక్ రెడ్డి, హరివర్ధన్, మణికంఠ, బబుల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ


తమ సోదరితో రాఖీ కట్టించుకుంటున్న ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 09): అను బంధాలకు ప్రతీక రాఖీ పండుగ. అన్నాచెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళు మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా రక్షబంధన్ జరుపుకుంటారు. శనివారం మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

★టీపీసీసీ ప్రధానకార్యదర్శి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తన సోదరిమణి కె.హేమలతరెడ్డి రాఖీ కట్టించుకుని ఆశ్వీరాదాలు పొందారు. అనంతరం స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

★బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి తన సోదరితో రాఖీకట్టించుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.


సోదరితో రాఖీ కట్టించుకుంటున్న దీక్షిత్‌రెడ్డి


అన్నలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్న చెల్లెలు


అన్న,తమ్ముడికి రాఖీ కడుతున్న సోదరి

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ ముందుకు సాగాలి

▶▶ కడ్తాల్‌లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు దళపతిగౌడ్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09): గ్రామ గ్రామానా కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులంతా ముందుకు సాగాలని యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చడంలో యూత్ కాంగ్రెస్ ముందుండి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోసు రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి యూత్ కాంగ్రెస్ జెండాను ఎగురవేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయి మొదలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి యువజన కాంగ్రెస్ ముందుండి చేస్తున్న కృషిని దళపతిగౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నూలుపూర్ణిమ గాయిత్రిధారణ

▶▶ మాడ్గుల హనుమాన్ ఆలయంలో పద్మశాలీల గాయిత్రిధారణ పూజలు

▶▶ కొండాలక్ష్మణ్ బాపూజీ అవార్డు పొందిన చేనేత కళాకారుడిని సత్కరించిన పద్మశాలీ సంఘం నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ప్రజలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయంలో నూలుపూర్ణిమ గాయిత్రి ధారణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సామూహిక గాయిత్రి ధారణలో పాల్గొన్నారు. తదనంతరం చేనేత జౌళి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు పొందిన మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు, పద్మశాలీ సంఘం నాయకులు గుర్రం చంద్రమౌళిని మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మసున అశోక్‌నేత, నాయకులు మసున వినోద్‌నేత, మసున విష్ణునేత, గంజి రమేష్‌నేత, యాదగిరినేత, ఏషాల వెంకటేశ్వర్లునేత, శివ నేత, పెండెం రాములు నేత, రాజు, గోషిక రాజు, శ్రీను,మసున కృష్ణయ్య, బోద నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సవాలతో రాఖీ పండుగ



కొందుర్గు, మేజర్ న్యూస్ (ఆగస్టు09): అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ (రక్షా బంధన్)ను శనివారం కొందుర్గు మండ లంలో ఆనం దోత్స వాలతో ఘనంగా జరుపు కున్నారు. రాఖీ పండుగ సందర్భంగా అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు అక్కా, చెల్లెళ్లు రావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. దూర ప్రాంతాల నుంచి తోబుట్టువులు రావడంతో అన్ని ఇండ్లల్లో సంతోషం వెల్లి విరిసింది. అన్నా తమ్ముళ్లకు, అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టీ స్వీట్లు తినిపించారు. అలాగే మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ ఉచిత శిక్షణలో ఉన్న బాలికలు, బాలురకు రాఖీలు కట్టారు. పట్టణాల నుంచి ఆడపడుచులు పల్లెలకు రావడంతో కొందుర్గు బస్టాండ్ మహిళలతో నిండిపోయింది. ఏ బస్సు చూసినా, ఫుల్‌గా వెళ్లింది. బస్సుల్లో నిలుచోవడానికి కూడా వీలు లేకున్నా, మహిళలు అలాగే బస్సుల్లో వెళ్లారు.

# నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష

**–అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 9) ః నీవు నాకు రక్ష.... నేను నీకు రక్ష.... మనం దేశానికి రక్ష అంటూ రాఖీ పండుగను శనివారం చేవెళ్ల మున్సిపాలిటిలో ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు తన పుట్టింటికి వెళ్లి అన్నదమ్ములకు రాఖీలను కట్టి ప్రేమనురాగాలను పంచుకున్నారు. అన్నచెల్లెల అనుబంధానికి అందమైన బంధం రాఖీ పండుగ. భారతీయ సాంస్కృతిని చాటి చెప్పేందుకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. రాఖీ పౌర్ణమి వచ్చిందంటే దూర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఇంటికి చేరుకుని అన్నాచెల్లెల అనుబంధం కలకాలం కొనసాగాలని సోదరిమణులతో రాఖీ కట్టించుకుంటారు. అన్నాచెల్లెలు ఆత్మీయతకు, అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాఖీ పండుగ నేటి ఆధునిక ప్రపంచంలోనూ మమతానురాగాలను సాక్షిగా నిలుస్తుంది. తోబుట్టువుల అనురాగానికి, ఆప్యాయతానురాగాలను ప్రతిరూపంగా రాఖీ పండుగ. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీపండుగ సందర్భంగా సున్నపు సుప్రతిక్, సున్నపు మహర్షిలకు తన సోదరీమణులు సున్నపు నివేదిత, సున్నపు చరితలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి అన్న ఆశీర్వాదం తీసుకున్నారు.

## అన్నాచెల్లెలి అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలు

**– సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09):అన్నాచెల్లెలి అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. నాకు నీవు రక్షా– నీకు నేను రక్షా అంటూ తోబుట్టువులంతా పుట్టింఢ్లకు చేరుకుని తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమను చాటుకుంటారని ఆయన వివరించారు. కడ్తాల్ మండలంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డికి తన సోదరి దేవసాని దీపికారెడ్డి రాఖీ కట్టి అనురాగాన్ని చాటుకున్నారు. అదే విధంగా మండలంలోని ఆయా గ్రామాలు తాండాలలో ప్రజలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ

- పదివేలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బుయ్యని
- సంతోషం వ్యక్తం చేసిన కుటుంబం

**తాండూరు మేజర్ న్యూస్(ఆగస్టు 9)**

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీ శనివారం నాడు తాండూరులో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి పాల్గొన్నారు.రాఖీ పండుగ వేడుకల్లో కూడా పాల్గొని, పలువురు మహిళలు రాఖీలు కట్టగా సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ముఖ్యంగా తాండూరు మండలం బెల్కటూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన నర్సమ్మ కూతురు వెంకట లక్ష్మి వివాహానికి పది వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీకి ధన్య వాదములు చెప్పారు.అలాగే పలువురు మహిళలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీకు రాఖీలు కట్టారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు చేరుకొని పలువురు మహిళలు ఎమ్మెల్యే తోపాటు పలువురు నేతలకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, ధారసింగ్,మురలీకృష్ణ గౌడ్,బంటు వేణుగోపాల్, మహిళనేత మాధవి తదితరులు ఉన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న ఎమ్మెల్యే.

# ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు..

- నిరుపేదల ఇంటి కల సహకారం చేసిన ప్రజా ప్రభుత్వం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(ఆగస్టు 9) : తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని, బిల్లులు కూడా సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు.శనివారం మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుం టుందని ప్రజలు గుర్తించాలని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు.ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులను మంజూరు చేస్తున్నారని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు హరీశ్వర్ రెడ్డి, గ్రామస్తులు,ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.





# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 09)ః**

దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన ఎం.శివలీల, చాకలి వెంకటయ్య, ఎండి బురాన్, చాకలి సత్యమ్మ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆశన్న గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆస్పత్రిలో అయినా ఖర్చులను శివలీల కు 24,000 రూపాయలు, చాకలి వెంకటయ్య కు 12,000,ఎండీ బురాన్ కి 56,000 రూపాయలు చాకలి సత్యమ్మకు 36,000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆశన్న గౌడ్ కోరిక మేరకు ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను మంజూరు చేయించి చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. ఆరోగ్యపరమైన సమస్యలున్న, రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన తనను సంప్రదించాలని, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో వైద్యానికి అయ్యే ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసి రూపంలో అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. గతంలో సర్పంచిగా ఉన్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందనిఅన్ని ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నల్ల సాయిలు, రవికుమార్ గౌడ్, లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ వేడుకలు..



**పూడూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 9):** యువతకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు అవకాశాలు కల్పిస్తుందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సబ్బండ వర్గాలకు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు.యువత రాజకీయాలో రాణించాలని ఆకాంక్షించారు. అవినీతి రహిత సమాజం కోసం యువత ముందడుగు వేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,డీసీసీ కార్యదర్శులు శ్రీనివాస్,అజీమ్ పటేల్,యాదగిరి గౌడ్, మేకల నరేష్,సుభాష్ అశోక్ ,సొసైటీ డైరెక్టర్ రాము,సల్మాన్, మహేందర్, శ్రీశైలం,సద్దాం, వేణు వివిధ గ్రామాల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కలిసిన టియూడబ్ల్యుజే ఐజేయూ నాయకులు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టియూడబ్ల్యుజే ఐజేయూ పరిగి తాలుకా అధ్యక్షుడు టి.శివ కుమార్ గౌడ్, కుల్కచర్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రభుత్వంలో ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, టియూడబ్ల్యుజే ఐజేయూ వివిధ దినపత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బండి వెంకట నరసమ్మతో రాఖీ కట్టించుకుని ఆశీర్వాదం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య

**దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 09)**ః ఆడపడుచుల ఆశీర్వాదమే మన అభివృద్ధికి సోపానం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని ఖమ్మనాచారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండి వెంకట నరసమ్మ వారి సోదరీమనులు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య అనుబంధానికి గుర్తుగా, జీవితాంతం ఒకరికి ఒకరు రక్షగా, కుటుంబ అనుబంధాల మధ్య ప్రేమకు చిహ్నంగా, సోదర సోదరీమణుల మధ్యన అనుబంధాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి ఎంతో విశేషమైన పండుగ తెలియజేశారు.



# రాగ ద్వేషాలు దాచిన రాఖిలేడ్చు...అన్నదమ్ములక్క చెల్లి, ఆత్మ గుర్తు పేగు బంధంబు

- ట్రాఫిక్ రూల్స్ అవగాహన కార్యక్రమం
- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి, మహిళా సిబ్బందిచే రక్షాబంధన్
- బాలాపూర్ సిఐ ఎం. సుధాకర్‌తో పాటు సిబ్బంది







బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 09): బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో రక్షా బంధనంతో అవగాహన కార్యక్రమం రాఖీ పండుగ రక్షకు రజీత, రమ్య రక్ష కులమేది రాఖీ తప్ప రక్త బంధంబు అని బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్ వాహనదారులకు ప్రజలకు హితువు పలికారు.వాహనదారులు బాలాపూర్ పరిసర ప్రాంతాలలో రోడ్డు రూల్స్ ఉల్లంఘించిన వారికి, హెల్మెట్ దరిద్రకుండా వాహనాన్ని నడుపుతున్న, ప్రయాణికులను ఆపి వారికి, పోలీస్ మహిళా సిబ్బందిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టించి హ్యాపీ రాఖీ రక్షా బంధన్ అని తెలియజేశారు. ఎవరైనా రూల్స్ ఉల్లంగించకుండా హెల్మెట్ ధరించకుండా రహదారిపై ప్రయాణం చేస్తున్న వారికి తమ సోదరీలా వారికి రాఖీ కట్టించికి రోడ్డు రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగిందని సుధాకర్ సిఐ తెలిపారు. భవిష్యత్తులో కూడ ఎవరు రూల్స్ ఉల్లంఘించకుండా హెల్మెట్ ధరించకుండా, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేసే వారికి ఈ అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడ చేస్తామని సీఐ తెలిపారు. అన్నదమ్ములక్క చెల్లి ఆత్మ గుర్తు పేగు బంధంబు పెనవేయు పోగురీతి రాఖి రాక పోకల పెంచు రాబడొచ్చు అన్నదమ్ముల కార్టీసీ కాస్తీ పెరుగు నని ప్రయాణికులకు తెలుపుతూ రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలులిపి,బాలాపూర్ పోలీస్ స్టేషన్లో రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, ఎస్సైలు, ఏఎస్ఐలు, మహిళా కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మీర్ పేట్ సీఐ రాజు కుమార్ నాయక్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

★యావత్ మీర్ పేట్ ప్రజానీకానికి పోలీసుల సూచనలు...



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 09):మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే ప్రజానీకానికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగలకు ఊర్లోకి వెళ్లేవారికి సీఐ రాజు కుమార్ నాయక్ తో పాటు సిబ్బంది సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు ఉంచకూడదు, సాధ్యమైనంత వరకు వెంట తీసుకుపోయే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటి గేటు తాళాలు లోపల వైపు వేసుకొని, మెయిన్ డోర్ తాళాన్నీ డోర్ కర్టన్ తో కవర్ చేయగలరు. అదేవిధంగా ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని అంతేకాక ఇంటి ముందు బట్టలు ఆరవేసి ఉంచాలని తెలిపారు. రాఖీ పండుగ నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లేవారు, బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు వారి వస్తువులు గురించి జాగ్రత్త వహించగలరు. లేనిచో జేబుదొంగలు బ్యాగుల్లో ఉండే బంగారు ఆభరణాలను, డబ్బులు తస్కరించే అవకాశం ఉంటుందని ఎల్లవేళలా బ్యాగులు వారి చేతుల్లోనే పట్టుకునేటట్లుగా చూసుకోవాలని సూచనలు తెలిపారు. ఎక్కువ రద్దీగా ఉండే షాపుల దగ్గర రాఖీలు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని లేకపోతే జేబు దొంగలు సెల్ఫోన్లను పర్సులను ధనాన్ని టస్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. మీ ఫోన్ ఎవరైనా దొంగిలించినట్లయితే వెనువెంటనే సిమ్ కార్డులను బ్లాక్ చేసుకోవాలని, లేనిచో మీ సెల్ ఫోన్ లో ఉండే ఫోన్పే మరియు గూగుల్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకునే అవకాశం ఉంటుందని, పై జాగ్రత్తలు పాటించాలని మీర్ పేట్ రాచకొండ కమిషనరేట్ పరిధి పోలీసులతో సీఐ రాజు కుమార్ నాయక్ తెలిపారు.

# దాత సహకారంతో... కేజీబీవీలో సీసీ కెమెరాల ఏర్పాటు





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు09): మండల పరిధిలోని పులుసుమామిడిలో ఉన్న కేజీబీవీలో దాత సహకారంతో సీసీ కెమెరాలను శనివారం ఏర్పాటు చేశారు. షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్, మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సాధిక్ 9 సీసీ కెమెరాలను దాదాపు 90వేల రూపాయలతో ఏర్పాటు చేయించారు. కేజీబీవీలో సీసీ కెమెరాలను సయ్యద్ సాధిక్ ఏర్పాటు చేయించడం వల్ల బాలికలకు భద్రత పెరిగిందని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ సాధిక్ మాట్లాడుతూ సమాజానికి బాలికల చదువు ఎంతో ముఖ్యమని, అందువల్ల కేజీబీవీలో విద్యార్థినీల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరిగిందని, విద్యార్థినీలకు తన వంతు సహకారం అందజేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి షేకినా నిస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీకు నేను రక్ష... నాకు నువ్వు రక్ష

వివేకానంద యోగ సమితి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం వివేకానంద యోగ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాఖి పౌర్ణమి సందర్భంగా వివేకానంద యోగ సమితి గురువులు భద్రయ్య సమక్షంలో మహిళలు యోగ నిర్వాహకులకు రాఖీ కట్టి, స్వీట్స్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యోగ గురువులు భద్రయ్య మాట్లాడుతూ.పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన అక్క, చెల్లెల్లు, తమ అన్న, తమ్ముళ్లకు అనుబంధానికి ప్రతీకగా ఈ రాకి పౌర్ణమి అని అన్నారు. రాఖీ బంధం అంటే తన సోదరుడికి సోదరి రక్షగా ఉంటుందని, అలాగే తన సోదరికి సోదరుడు రక్షగా ఉంటాడని, ఈ సర్వ జగత్తుకు ఆ శ్రీరామ రక్షగా ఉంటారని తెలిపారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09): అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండగని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ అన్నారు. రాఖీ పర్వదినం పురస్కరించుకుని శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కందుకూరు నగరశాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. నేను నీకు రక్ష,నాకు నీవు రక్ష మనమందరం దేశానికి, సంస్కృతికి రక్ష అని తెలిపారు. విద్యార్థుల్లో సోదర భావం, కులమత బేధం లేకుండా ఐక్యత భావం కోసం సమాజం పట్ల మనమంతా ఒకటే అనేభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రక్షాబంధన్ విశిష్టతను తెలియపరుస్తూ ఏ విద్యార్థినికి ఆపద వచ్చిన అందరం కలిసి మెలసి పోరాడాలని, అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనే సోదర భావంతో మెలగాలని శ్రీరామ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నగర కార్యదర్శి గంగవరం వినయ్, పూర్వ కార్యదర్శి డిల్లీ భాను ప్రసాద్,అమరేందర్,మణి,కిరణ్,శివ,మహేష్, అచ్యుత్, మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా చేవెళ్లలో యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 9) : చేవెళ్ల పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# దేవేందర్‌రెడ్డి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09):రాఖీ పౌర్ణమి సందర్భంగా మహేశ్వరం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యుల మధ్య రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... హిందూ ధర్మంలో అన్నచెల్లెలు, అక్క తమ్మునికి అనుంబధ, అనురాగాలకు ప్రతీక రాఖీ పండుగని అన్నారు. తన సోదరిమణులు రాఖీ కట్టగా వారి ఆశ్వీరాదం తీసుకు న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎల్మటి లక్ష్మి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన షేర్ సింగ్ యోగి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):రాఖీ పౌర్ణమి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి కార్యకర్త షేర్ సింగ్ యోగి కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసి రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేర్సింగ్ యోగికి బండి సంజయ్ సతీమణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# జుంటుగిరి శ్రీరామ పుణ్యక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

- ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చిన రామయ్య
- భక్తులకు అన్నదానం నిర్వహించిన బిచ్చల మల్లయ్య ప్రసాద వితరణ





**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** తాండూర్ నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటి యాలాల మండలం పరిధిలోని జుంటుపల్లి దగ్గరలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో మినీ జాతరలో పోటెత్తిన భక్తులు మహారాష్ట్ర పూణే కర్ణాటక సోలాపూర్ కొడంగల్ మహబూబ్ నగర్ వికారాబాద్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వంటవారపు చేసుకుని ఉపవాసలు దీక్షలు విడిచారు, తాండూరు హైదరాబాద్ చెందిన బిచ్చల మల్లయ్య కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులువదిరాజ్ జోషి, వేద మంత్రోచ్చారణ లతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ మాజీ చైర్మన్ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు అన్నదానం నిర్వహించిన బిచ్చల మల్లయ్యను ఘనంగా సన్మానించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు,చేర్మెన్ శ్యాంసుందర్ రావు, రాఘవేందర్ రావు,హన్మంత్ రావు, పూజారులు తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

**- మాజీ ఎం.పి రవీందర్ నాయక్**





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** లంబాడి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని,గిరిజనులపై జరుగుతున్న దాడులను నివారించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మాజీ మంత్రి, పార్లమెంటు సభ్యులు రవీందర్ నాయక్ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలోసేవాలాల్ మహారాజ్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ, గిరిజన సంక్షేమ సంఘం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం వేడుకలను శనివారం గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ నాయక్, సేవాలాల్ మహారాజ్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రవీందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ బంజారా హక్కుల కొరకు బంజారా జాతి ఐకమత్యంగా పోరాటం సాగించాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి మాణిక్ పవర్ మహారాజ్,గిరిజనుల ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నాయక్, పీకల నాయక్, అఖిల భారత బంజారా సేవ సంగ్ కార్య అధ్యక్షుడు జగన్ నాయక్ కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక పీఠాధిపతి వజ్ర హాస్పిటల్ ఎం.డి జి.ప్రకాష్ నాయక్ కు కొమరం భీమ్ అవార్డు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బంజారా గాయకుడు మురళి నాయక్, గులీబాయి, సుగుణ, స్వప్న, సరోజ, కాలనీవాసులు భీమానాయక్, వెంకన్న నాయక్, కిషన్ నాయక్, భీమ్ సింగ్ నాయక్, శివా నాయక్, సురేష్ నాయక్, చంటి నాయక్, ఓయూ జెఏసి అధ్యక్షులు చంటి, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ సురేష్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయక్, భాగ్య నాయక్, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో మంది నాయకులను అందించిన ఘనత యూత్ కాంగ్రెస్‌దే..

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు**



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 9):** కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకమైందని, ముందు తరాలకు ఎంతో మంది నాయకులను అందించిన ఘనత యూత్ కాంగ్రెస్‌దేనని జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు అన్నారు. యూత్ కాంగ్రెస్ పటిష్టతతో రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ఆహర్నిషలు కష్టపడతామన్నారు. యూత్ కాంగ్రెస్ 65వ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన సమయంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, బీసీ సంఘం నాయకుడు భీమారాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ మైపాల్, అశ్వాక్, యూసుఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, మహిపాల్, షఫీ, సాయిలు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాన్ని చాటుకున్న మహిళలు

**ముస్లిం సోదరులకు రాఖీలు కట్టిన మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దీప నర్సిములు, తదితరులు**



ఇర్షాద్‌కు రాఖీలు కడుతున్న మహిళలు.

**తాండూరు మేజర్ న్యూస్(ఆగస్టు 9)**

తాండూరు పట్టణంలో పలువురు మహిళలు మత సామారస్యాన్ని చాటుకున్నారు. పవిత్రమైన రాఖీ పండుగ సందర్భంగా శనివారం నాడు ముస్లిం సోదరులకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. తాండూరు మున్సిపల్ మాజీ వైస్ చెర్ పర్సన్ శ్రీమతి దీప నర్సిములు తోపాటు పలువురు మహిళలు రాఖీలు కట్టారు.పట్టణంలోని ఎన్టిఆర్ కాలానికి బిఆర్ఎస్ పార్టీ తరపున ఇంచార్జిగా ఉన్న ఇర్షాద్ కు,యువ నేత ఐన ఇంత్యాజ్ కు పలువురు మహిళలు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలానితో పాటు, పలువురు మహిళలు ఇర్షాద్ నివాసానికి వెళ్లి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఇర్షాద్ సోదరీమణులకు ధన్యవాదములు చెప్పారు.

# పోచారంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు ఆకిటి యుగేందర్ రెడ్డి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఆగస్టు, 09):** పోచారం మున్సిపాలిటీలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకిటి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుక్వర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి హాజరు కాగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్, మధు, రాము, అక్షయ్, ఆవుల మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 09):**

చౌదరిగూడలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకటాద్రి టౌన్ షిప్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా వినోద్ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్, శ్రీహరి, శ్రావణ్ యాదవ్, మధు యాదవ్, బాబు యాదవ్, నవీన్ చారి పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు...







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆయన సోదరీమ ణులు రాఖీ కట్టారు. శనివారం ఉదయం బంజారా హిల్స్ మంత్రుల నివాసంలోని స్పీకర్ ప్రసాద్ అధికార నివాసానికి ఆయన అక్కలు ఉదయరాణి, శోభ, రేణుక మరియు చెల్లెలు వీణారాణి, ప్రియద ర్శినిలు విచ్చేసి తమ సోదరుడు ప్రసాద్‌కు రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. ఈసందర్భంగా తన సోదరీమణులకు సభాపతి ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అక్కా-తమ్ముడు, అన్నా-చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని ఆయన పేర్కొన్నారు. అనుబంధాలకు ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు అందరికీ స్పీకర్ ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాస్‌పల్లిలో బెల్టు షాపులు బంద్

- తీర్మాణం చేసిన గ్రామస్థులు



**కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు09):** మద్యానికి బానిసలై, రోగులుగా మారి, అర్థాంతరంగా తనువులు చాలిస్తున్న వారిని చూసిన ఆ గ్రామ యువత స్పందించింది. దీనకి మూల కారణమైన బెల్టు షాపులను మూసివేయించాలని తీర్మాణం చేశారు. గ్రామస్థుల కథనం మేరకు ... మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లిలో 7 బెల్టు షాపులు ఉండడంతో మద్యం ఎక్కడంటే అక్కడ దొరుకుతుం దని, దీంతో మందు బాబులు ఉదయం నుంచే తాగుతున్నారని, పనులకు వెళ్లకుండా, గొడవలకు దిగుతున్నారని గ్రామస్థులు తెలిపారు. భార్యలు పనులకు వెళ్లి తెచ్చిన డబ్బులను భర్తలు తాగుడుకు అలవాటు పడి ఖర్చు చేస్తుండడంతో, ప్రతి రోజు వారి కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నాయని, దీంతో తాగుడుకు అలవాటు పడిన కుటుంబాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగుడుకు అలవాటు పడిన మరి కొంత మంది చిన్నతనంలోనే రోగాలబారిన పడి అర్థాంతరంగా తనువులు చాలిస్తుండడంతో, ఆ కుటుంబాలకు దిక్కు లేకుంగా పోతుందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా సంసారాలను నాశనం చేస్తున్న మద్యాన్ని పూర్తిగా తమ గ్రామం నుంచి తరమివేయాలని గ్రామానికి చెందిన పెద్దలు, యువత నిర్ణయించు కున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న 7 బెల్టు షాపులను మూసివేయాలని శనివారం తీర్మాణం చేశారు.

ఈ నెల 14వ తేదీ వరకు ఉన్న స్టాకును అమ్ముకోవా లని, ఆ తరువాత 15వ తేదీ నుంచి గ్రామంలో మద్యం అమ్మితే 10లక్షల జరిమానతో పాటు 20 చెప్పు దెబ్బల శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం అమ్మడం చూసి పట్టుకున్న వారికి, సమాచారం ఇచ్చిన వారికి 10వేలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతిగడపకు చేరడమే లక్ష్యం

- బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి
- గుమ్మడవెల్లి,ఆకులమైలారంలో సంపర్క అభియాన్ కార్యక్రమం



ఆకులమైలారంలో ఇంటింటికి కేంద్ర పథకాలపై అవగాహన

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09):
కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి నాయక త్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గపడకు చేరేవిధంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి చేరే విధంగా కృషిచేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి అన్నారు.
బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మడవెల్లి, ఆకులమై లారంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలన్నదే బీజేపీ లక్ష్యమని, కేంద్రం బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో పథకాల పై అవగాన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు.
కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గౌర ప్రభాకర్, ముచ్చర్ల మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, నాయకులు అచ్చన పాండు, అచ్చన కృష్ణ కుమార్, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్, మండల కార్యదర్శి రఘునందన్, కోఆపరేటివ్ డైరెక్టర్ గౌర వెంకటేష్, ఏకుల మల్లేష్, అచ్చన సురేష్,మోతిలాల్, డిల్లి అనిల్,తాళ్ల నరేందర్,దేవయ్య, చంటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి చంద్రశేఖర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఏసిఆర్ నివాసంలో మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్ కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన సోదరీమణులకు మాజీ మంత్రి చంద్రశేఖర్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒకరి వ్యాపారం దిన దినానికి అభివృద్ధి చెందాలి

- కారం దోష హోటల్ ఓపెనింగ్‌కి బిజెపి నేతలు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 09):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కారం దోశ హోటల్ ఓపెనింగ్ కి మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ లతోపాటు బిజెపి నేతలు కలిసి ప్రారంభించారు. మీర్ పేట్ కార్పొరేషన్లో కారం దోశ హోటల్ యజమాన్యం మహేందర్ రెడ్డి కుటుంబ సమేతగా ఏర్పాటు చేసిన ఓపెనింగ్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, అలాగే మీర్ పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి మీర్ పేట్ 1-2 ప్రధాన కార్యదర్శులు ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, సిద్దాల శ్రీనివాస్, కార్పొరేటర్లు రవి నాయక్, చవ్వా శ్రవణ్ , తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,మహేంద్ర రెడ్డి కి ఆశీర్వదించారు.

# విద్యుత్ ఘాతానికి గురై యువరైతు మృతి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):**



విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన భాస్య నాయక్ (ఫైల్ ఫోటో)

విద్యుత్ ఘాతానికి గురై యువరైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బిందెమ్ గడ్డ గ్రామ పంచాయతీలోని చింతలకుంట తండాకు చెందిన నేనావత్ భాస్య నాయక్(44) తన వ్యవసాయ పొలంలో బోరు మోటార్ కు విద్యుత్ సమస్య రావడంతో సంబంధిత ట్రాన్స్ఫార్మర్ దగ్గర సమస్యను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం యువరైతు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆడపిల్లల ఆశీర్వాదం... మన అభివృద్ధికి సోపానం

### శ్రీదేవి, శ్రీ లతా రెడ్డి సోదరీ మనులతో రాఖీ కట్టించుకుని ఆశీర్వాదం తీసుకున్న దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి





**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09)**: ఎల్లప్పుడూ మన మేలు కోరి, మనం ఎంతో ఎత్తుకు ఎదగాలని ఎల్లప్పుడు ఆకాంక్షించే మన ఆడపిల్లల ఆశీర్వాదం మనకు ఉండాలని, వారి ఆశీర్వాదమే మన అభివృద్ధికి సోపానం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, బ్రదర్స్ అన్నారు. శనివారం నాడు రాఖీ పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, బ్రదర్స్ కి సోదరీమణులు శ్రీదేవి, శ్రీలత రెడ్డి,వారికీ రాఖీలు కట్టగా, అందుకువాళ్లు ఎంతగానో సంతోషించి సోదరీ మణుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య అనుబంధానికి గుర్తుగా, జీవితాంతం ఒకరికి ఒకరు రక్షగా, కుటుంబ అనుబంధాల మధ్య ప్రేమకు చిహ్నంగా, సోదర సోదరీమణుల మధ్యన అనుబంధాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి ఎంతో విశేషమైన పండుగ అని, ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంత సంపాదించినా మన తోబుట్టువుల ఆశీర్వాదం, మన పట్ల వారి ప్రేమ జీవితాంతం ఉండే విధంగా మనం మసులుకోవాలని, మన తోబుట్టువులందరినీ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా కుటుంబ పరంగా మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

# పెద్దేముల్ మండలంలో ఇంట ఇంటి రాఖీ పండుగ సందడి



పెద్దేముల్ మండల గాజీపూర్‌లో ముస్లీం యువకులకు రాఖీలు కడుతున్న దృశ్యం



పెద్దేముల్ తండాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్‌కు రాఖీలు కడుతున్న అక్కా, చెల్లెళ్లు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 09)**:

మండలంలో మంబాపూర్, కందనెల్లి, గాజీపూర్, పెద్దేముల్, ఇందూరు, తట్టెపల్లి, నాగులపల్లి, గోపాల్‌పూర్, మారేపల్లి, జనగాం, అడ్కిచెర్ల, జైరాంతండా, పెద్దేముల్‌తండా, సిద్దన్న మడుగుతండాతో పాటు పలు గ్రామాలల్లో శనివారం రాఖీ పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.అక్కా తమ్ముళ్లు , అక్క చెల్లెళ్ల అనుబందానికి ప్రతీక రక్షాబందన్ అని పలువురు అన్నారు. ఈ పండుగను పెద్దేముల్ మండలంలోని గాజీపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో కుల మత భేదం లేకుండా పండుగను జరుపుకున్నారు.అక్కా చెల్లెళ్లు , అన్న తమ్ముల ఇండ్ల వద్దకు వెళ్లి రాఖీలు కట్టారు.భారతీయ సంస్కృతికి జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేధికగా నిలుస్తుందని పలువురు పేర్కోన్నారు.సోదర, సోదరి మనులు రంక్షా బందన్ శుభకాంక్షలు తెలియచేశారు.

# ఆడపడుచుల ఆశీర్వాదం... మన అభివృద్ధికి సోపానం

- సోదరీతో రాఖీ కట్టించుకుని ఆశీర్వాదం తీసుకున్న మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09)**:
ఎల్లప్పుడూ మన మేలు కోరి, మనం ఎంతో ఎత్తుకు ఎదగాలని ఎల్లప్పుడు ఆకాంక్షించే మన ఆడపిల్లల ఆశీర్వాదం మనకు ఉండాలని, వారి ఆశీర్వాదమే మన అభివృద్ధికి సోపానం అని దోమ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి. అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి సోదరీ ఆయనకు రాఖీలు కట్టగా, అందుకు ఆయన ఎంతగానో సంతోషించి సోదరీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య అనుబంధానికి గుర్తుగా, జీవితాంతం ఒకరికి ఒకరు రక్షగా, కుటుంబ అనుబంధాల మధ్య ప్రేమకు చిహ్నంగా, సోదర సోదరీమణుల మధ్యన అనుబంధాన్ని తెలిపే రాఖీ పౌర్ణమి ఎంతో విశేషమైన పండుగ అని, ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంత సంపాదించినా మన తోబుట్టువుల ఆశీర్వాదం, మన పట్ల వారి ప్రేమ జీవితాంతం ఉండే విధంగా మనం మసులుకోవాలని, మన తోబుట్టువులందరినీ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా కుటుంబ పరంగా మంచి ఉన్నత స్థితిలో ఉంచడానికి మనమందరం ప్రయత్నం చేయాలని, అందుకు తగిన విధంగా సహకరించాలని దోమ మండల సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...



**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 9)**: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులు వరలక్ష్మి, ఉదయ్ కిరణ్ లకు చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడా నికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేంద ర్, డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దశరథ్, నాయకులు చిన్న నారాయణ, అంబటి రాజు, అంజి, పెద్ద నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09)**: అన్న, చెల్లెలు మరియు అక్క, తమ్ముళ్ల మధ్య ప్రేమకు మరియు నమ్మకానికి ప్రతీక అయినటువంటి రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరుడు.. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ఆయన నివాసంలో సోదరీమణులు అనంతమ్మవిమరియు సత్యమ్మ లు రాఖీ కట్టారు. అదేవిధంగా తన సోదరుడు వైభవ్ ఆనంద్ కు డాక్టర్ మెతుకు ఆనంద్ కూతురు వినూత్న ఆనంద్ రాఖీ కట్టారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అండ..

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**తాండూర్‌రూరల్,మేజర్‌న్యూస్(ఆగస్టు09)**:అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు మండలం చెంగోల్ గ్రామస్తులైన గడ్డం సునీతకు ఐదు లక్షల ఎల్ఓసి ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెంగో ల్ గ్రామ యువ నాయకులు రాము యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, సాయిపూర్ నరసింహులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలోని మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి నివాసంలో రాఖీ పండుగ వేడుకలు



**ఘట్‌కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 09)**:

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కుమార్తె జీవిక రెడ్డి సోదరులైన బోయపల్లి ప్రణత్ రెడ్డి, వర్షిత్ రెడ్డి, బోయపల్లి మల్లారెడ్డి(మాన్విక్ రెడ్డి), ప్రన్విక్ లకు శనివారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తి రెడ్డి, సూర్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, రఘురాం రెడ్డి, చెల్లెలు రజిత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం
10 ఆగస్టు 2025

# భక్తిశ్రద్ధలతో నూలు పూర్ణిమ గాయత్రి యజ్ఞం







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 09 ): పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 39వ నూలు పూర్ణిమ గాయత్రి యజ్ఞం, గాయత్రి ధారణ, రక్షాబంధన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పద్మశాలి కుల బాంధవులు, మహిళలు పాల్గొని గాయత్రి ధారణ, నూలు పూర్ణిమ, యజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు అప్పం శ్రీను, గాజుల శ్రీను, కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి గాజుల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షుడు మామిడి శెట్టి రవి, కోశాధికారి చెరుకు రవి, మహిళా సంఘం అధ్యక్షురాలు అప్పం అలివేలు, నాయకులు మన్నగిరి, గుజ్జరి ప్రవీణ్, మహిళా సంఘం నాయకులు చెరుకు యాదమ్మ, అప్పం శ్రీలత పాల్గొన్నారు. అదేవిధంగా రాఖీ పండుగను పురస్కరించుకొని పట్టణంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో రాఖీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెలు, అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగను తన సోదరులకు రాఖీలు కట్టి వేడుకలు జరుపుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయోగం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఆగస్టు 08) : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల ఆరోగ్యబద్రతకు ఎంతగానో ఉపయోగపడుతుందని మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిదిలోని పూర్వపు పడకల్ గ్రామ పంచాయతీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన పుట్టి జంగమ్మ అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార 60 వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం లబ్దిదారురాలి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రిని సహయానిది చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడ మోని శ్రీశైలం, నాయకులు నీలకంఠ, మంజునాథ్, శశాంక్, దీక్షిత్, పుట్టి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఆగస్టు 08) : మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మండల కేద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి జెండాను శివకుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డిగ్రీ కృష్ణ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఆరిఫ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, గ్రామ అధ్యక్షుడు పెరుమండ్ల రమేష్ , కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నరేష్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ , ఉపాధ్యక్షులు భరత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సభవట్ రాజేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు



రెడ్డి, డేవిడ్, శంకర్, ప్రకాష్ గౌడ్, నరేందర్, వెంకటేష్ , సురేష్ , సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహిళలకు కాంగ్రెస్ పార్టీతోనే రక్షణ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో రాఖీ పండుగ సంబురా లు ఘనంగా జరిగాయి. ఆయన తోడబుట్టిన అక్క చెల్లెళ్ళతో పాటుగా, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్ళు తన ఇంటికి వచ్చి స్వీట్ తినిపించి, రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పథకాలు అన్ని మహిళలకు ఆర్థిక లబ్ది చేకూరేలా ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్ లు, రేషన్ కార్డులు జారీ, ఇందిర మ్మ ఇళ్ళు, పొదుపు గ్రూప్ మహిళా సంఘా లకు రుణాలు పంపిణీ విజయవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. అన్నా చెల్లి, అక్కా తమ్ముడు మధ్య అనురాగాన్ని పంచే పండుగ రాఖీ అన్నారు. వారి నడుమ ఉండే ఆత్మీయత, అనుబంధానికి రాఖీ ప్రతీ కగా నిలుస్తుందన్నారు.కులమతాల తారత మ్యం లేకుండా తన ఇంటికి వచ్చి రాఖీలు కట్టిన మహిళలకు, నాయకురాళ్ళకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మల్కాజిరి బి బ్లాక్ అధ్యక్షురాలు ఆశ, మౌలాలి డివిజన్ అధ్యక్షురాలు భాగ్యా రాణి, సీనియర్ నాయకురాలు జాన్ బీ, పల్లవి, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి తెచ్చింది అనురాగాల బంధాలు

గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 09) అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాదు ఏది సాటి. తమ సోదరులకు రాఖీ కట్టి మురిసిపోయిన సోదరీమణులు. గండిపేట్ మండలంలోని ప్రజా ప్రతినిధులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రోడ్ల పై వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రధాన కోడలు ట్రాఫిక్ జామ్ కావడంతో గంటలు తరబడి వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి... ట్రాఫిక్ జామ్ లతో తమ సోదరులకు రాఖీ కట్టడానికి వస్తున్న మహిళలు అవస్థలు పడ్డారు.



నార్సింగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ దంపతులు కు రాఖీ కడుతున్న ఆయన సోదరి.



రక్షాబంధన్ సందర్భంగా తన సోదరులకు రాఖీలు కట్టి మురిసిపోయిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి.



నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ కు రాఖీ కడుతున్న ఆర్పీ మసరత్ జాను.



కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగ సంతోషంగా నిర్వహించుకున్న హరీష్ గౌడ్.



కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగ సంబరాలు చేసుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్.



రాఖీ పౌర్ణమి సందర్భంగా తమ సోదరులకు రాఖీ కడుతున్న సోదరీ.